01ATP08F_01ATP08F.qxd 08-08-2023 PM 11:01 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 09 ఆగస్టు 2023 పేజీలు : 04

జిల్లాలో బాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న

మండల, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి

హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 8 ప్రభాతవార్త
జిల్లాలో బాలికల నిష్పత్తి తక్కువగా వున్న మండల, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు.

కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో మంగళవారం గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 రూల్స్ 1996, పిసి పిఎన్‌డిటి యాక్ట్ అమలుకు సంబంధించి జిల్లా స్థాయి జాయింట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, సచివాలయం ఎఎన్‌ఎం, మహిళా పోలీసు, అంగన్‌వాడి వర్కర్, ఆశావర్కర్ కమిటీగా ఏర్పడి కలిసి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మండల స్థాయిలో తహశీల్దార్ చైర్మన్‌గా, మెడికల్ ఆఫీసర్ కన్వీనర్, ఎంపిడిఒ, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ఆశా నోడల్ ఆఫీసర్, స్వచ్ఛంధ సంస్థ బాధ్యులు ఒక కమిటీగా ఏర్పడి మండల స్థాయిలో బాలికల నిష్పత్తి సమానంగా వుండేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ఉన్నత పాఠశాలలు, కెజిబివి, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఈ కార్య క్రమానికి సంబంధించి ప్రత్యేక అవగాహన కార్య క్రమాలు నిర్వహించాలని, వైద్యసిబ్బంది ఏర్పాటు చేయాలని, ఇవన్నీ ఒక యాక్షన్ ప్లాన్ ప్రకారం నిర్వహించాలన్నారు. ఈ అవగాహన కార్య క్రమాలు నిరంతరం కొనసాగించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖతో పాటు వివిధ శాఖలు ముఖ్యంగా ఐసిడిఎస్, ఎడ్యుకేషన్, డ్వామా, డిఆర్‌డిఎ, పోలీసు, తదితర శాఖల సహకారంతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా సరిహద్దుల్లో కర్ణాటక ప్రాంతాల అధికారులతో సమన్వయం చేసుకుని బాల బాలికల నిష్పత్తి స్థాయిని బట్టి తగిన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యుగంధర్, అదనపు జిల్లా పోలీసు అధికారి విజయభాస్కర్‌రెడ్డి, వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదేవి, జిల్లా ఆసుపత్రుల కో ఆర్డినేటర్ డాక్టర్ కృష్ణవేణి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ హనుమన్న, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఐసిడిఎస్ నోడల్ ఆఫీసర్ వనజాక్షి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, డిఆర్‌డిఎ ఎపిడి ఈశ్వరయ్య, మెప్మా అంజద్‌హుస్సేన్, విద్యాశాఖ అదనపు డైరెక్టర్ నాగరాజు, జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణనాయక్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి గైనకాలజిస్టు డాక్టర్ పార్వతి, రేడియాలజిస్ట్ డాక్టర్ సురేష్, పీడియాట్రీషియన్ డాక్టర్ రవికుమార్, వైద్యఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ సుజాత, నారాయణస్వామి, అనుపమ, మహేందర్, ఎస్ఒ మారుతిప్రసాద్, ఆర్డీటి హెల్త్ డైరెక్టర్ సిరప్ప, రెడ్స్ సంస్థ భానుజు, హెడ్స్ సంస్థ విజయ్‌కుమార్, డెమో ఉమాపతి, త్యాగరాజు, గంగాధర్, వేణు, కిరణ్, వెంకటేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తి పెంపొందేలా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, హాజరైన వివిధ శాఖల అధికారులు

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 08, ప్రభాతవార్త
శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి ఎన్.విష్ణు, డిఆర్ఓ కొండయ్య, చీఫ్ కోచ్ ఉదయభాస్కర్, మున్సిపల్ కమీషనర్లు మరియు ఎంపిడిఓలు తదితరలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వం అక్టోబర్ 2వ తేది గాంధీజయంతిని పురస్కరించుకొని అత్యంత ప్రతిష్టాత్మకంగా సచివాలయ స్థాయి నుండి జిల్లా స్థాయిలో వివిధ రకాల క్రీడలు నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆడుదాం ఆంధ్ర కోసం మస్కట్‌లోగోను ఉత్సాహం ఉన్నవారు ప్రతిపాదనలు పంపాలని, లోగోకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో పరిశీలించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జాతిపిత మహాత్మాగాంధీ పుట్టినరోజు అయిన అక్టోబర్ 2 నుండి 45 రోజుల పాటు సచివాలయాలు, మండలాలు, నియోజకవర్గం, జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయిలలో వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబాడ్డీ, క్రికెట్ క్రీడలను నిర్వహించాలని భావిందని, దీనికి సంబంధించిన మస్కట్ లోగోనే రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేయనున్నారన్నారు. ఈ నెల 10వ తేది లోగా ఆన్‌లైన్ దరఖాస్తులు పంపాలన్నారు. జిల్లా నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికైన మొదటి, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులుగా రూ.50వేలు, రూ.30 వేలు, రూ.20 వేలను రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. కావున ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, తొలుత వార్డు, గ్రామ సచివాలయాల పరిధిలో, ఆపై మండల, నియోజకవర్గ స్థాయి, రాష్ట్ర స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రధానంగా క్రికెట్, బాడ్మింటన్, వాలీబాల్, ఖోఖో, కబాడ్డీ పోటీలను పురుషులు, మహిళలకు వేరువేరుగా నిర్వహిస్తామన్నారు. విద్యార్థినీ విద్యార్థులు కూడా ఈ పోటీల్లో పాల్గొనవచ్చని, వీలైనంత ఎక్కువ మంది ప్రజలు ఈ ఆటల పోటీల్లో పాల్గొనేలా కృషి చేయాలన్నారు. అధికారులందరూ భాగస్వాములై సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని, గత నెల రోజులుగా కసరత్తు చేస్తున్నామని, ఆటల మైదానాలు ఇప్పటికే గుర్తించామన్నారు. ఎక్కడ ఏ ఆటల పోటీలు నిర్వహించాలో ప్రణాళికలు రూపొందించాలన్నారు.

ఈ నెల 9 నుండి నా భూమి... నా దేశం...

కేంద్రప్రభుత్వం ఆదేశాలమేరకు ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఈ నెల 09వ తేది నుండి 20వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా నాభూమి నాదేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు, పట్టణ ప్రాంతాల్లో పలు కార్యక్రమాలు చేపట్టాలని, దేశ సంక్షేమం కోసం ప్రాణత్యాగాలు చేసిన స్థానికమహనీయులను, సాహసవంతులను, వీరులను స్మరించుకోవాల్సి ఉందన్నారు. ఈ నెల 9వ తేది నుండి అన్ని గ్రామాలు, పట్టణాల్లో ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి సందేశంతో పాటు దేశం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధులు, త్యాగధనులు, వీరులను గుర్తు చేసుకుంటూ, అమృత్ సరోవర్లు, నీటి వనరుల వద్ద జ్ఞాపక శిలాఫలకాలను ఏర్పాటుచేసుకొని సెల్ఫీలను దిగి నిర్ణీత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రతి కార్యక్రమంలో ప్రజలు మట్టినికానీ, మట్టిదీపాన్ని కానీ చేతిలో ఉంచుకొని పంచప్రాణ ప్రతిజ్ఞ చేయాలన్నారు. శిలాఫలకాల చుట్టూ మట్టిదీపాలను వెలిగంఆచాలని, ఈ నెల 10వ తేదిన పంచప్రాణ ప్రతిజ్ఞ రెండవ సెల్ఫీ తీసుకొనిఅప్‌లోడ్ చేయాలని, ఈ నెల 11న వసుధకు వందనం పేరుతో 75 మొక్కలు నాటి ఫోటోలు అప్‌లోడ్ చేయాలని, ఈ నెల 14న వీరులకు వందనంతో మరణించిన వీరుల కుటుంబాలు, జీవించి ఉన్న వీరులతో ఫోటోలు తీసుకొని అప్‌లోడ్ చేయాలని, ఈనెల 15న జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేయాలన్నారు. అనంతరం ఈనెల 16 నుండి 20వ తేది వరకు మండలాలు, పెద్ద మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌లలో నిర్ణీత షెడ్యుల్ మేరకు పలు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామ పంచాయతీలు, మండలాలకు చెందిన యువత మట్టిని కళశాలలో తీసుకొని ఈ నెల 27,28 తేదీలలో ఢిల్లీకి చేరుకొని అక్కడ కర్తవ్యపథ్‌లో జరిగే ముగింపు కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఇందు కోసం ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి రామాంజనేయులు, డిపిఓ విజయ్‌కుమార్, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, 6మున్సిపాలిటీల కమీషనర్లు, ఎంపిడిఓలు, జిల్లాలోని ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

చెక్కును కలెక్టర్‌కు అందచేస్తున్న సప్తగిరి క్యాంపర్ వైస్‌ప్రెసిడెంట్ హనీఫ్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 8 ప్రభాతవార్త
అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులకు మెరుగైనవైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఇఎన్‌టి, బ్లడ్‌బ్యాంకు, అత్యవసర పరికరాలు అందించడం కోసం సిఎస్ఆర్ యాక్టివిటీ కింద 11 లక్షల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్‌కు లోలూరు వద్దనున్న సప్తగిరి క్యాంపర్ వైస్‌ప్రెసిడెంట్ ఎం.డి హనీఫ్ అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వజన వైద్యశాలలో ఇఎన్‌టి, బ్లడ్‌బ్యాంకు, అత్యవసర పరికరాల కోసం రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సప్తగిరి క్యాంపర్ కంపెనీ వారు 11 లక్షల రూపాయలు అందచేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సప్తగిరి క్యాంపర్ వైస్‌ప్రెసిడెంట్ ఎండి హనీఫ్ మాట్లాడుతూ తమ కంపెనీ డైరెక్టర్లు మహేష్‌రెడ్డి, శిల్పారెడ్డిల సూచనల మేరకు సామాన్య ప్రజలకు అవసరమైన వైద్యసంరక్షణ చికిత్స అందించడం కోసం ఈ మొత్తాన్ని అందచేయడం జరిగిందన్నారు. గతంలో కూడా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వైద్యపరికరాల కోసం 20 లక్షల రూపాయల చెక్కును అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కుషాల్‌జైన్, డిఆర్ఓ గాయత్రిదేవి, ఆర్ఎంఒ పద్మజ, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, వాలంటీర్ ఆర్గనైజేషన్ ఆలంబన జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం కావాలి.. పిజెఆర్ ఎమ్మెల్యేగా రావాలని ప్రత్యేక పూజలు

అనంతపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త బ్యూరో
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు 2024లో ముఖ్యమంత్రిగా కావాలని గుంతకల్లు నియోజకవర్గం పిజెఆర్ సోషల్‌సర్వీస్ వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి ఎమ్మెల్యే టికెట్టు రావాలని ఎమ్మెల్యేగా గెలవాలని శిర్డిసాయిబాబా సన్నిధిలో ప్రత్యేక పూజలు మంగళవారం పిజెఆర్ అభిమానులు నిర్వహించారు. అనంతరం పిజెఆర్ అభిమానులు మహేంద్ర టి.నరసప్ప, కె.రామచంద్ర, సి.రామాంజినేయులు మాట్లాడుతూ.. గుంతకల్లు పట్టణం నుంచి శిర్డి సాయిబాబా చెంతకు చేరుకుని బాబు ముఖ్యమంత్రత కావాలని పిజెఆర్ ఎమ్మెల ఏయ బిఫాం అందుకుని ఎమ్మెల్యేగా గెలవాలని శిర్డిసాయిలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే నిరుద్యో గులకు ఉద్యోగాలు రావాలన్నా మహిళలు భవిష్యత్తు, పిల్లల భవిష్యత్తు ఐదు కోట్ల ఆంధ్రుల బంగారు భవిష్యత్తు బాగుండాలంటే నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అవుతుందన్నారు. రైతన్నల క్షేమం కోరేది ఒక నారాచంద్రబాబునాయుడు అన్నారు. తెదేపా సూపర్ సిక్స్ మేనిఫెస్టో ద్వారా ప్రతి ఒక్కరి భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మారుతుందన్నారు. గుంతకల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే గుంతకల్ నియోజకవర్గ ప్రజలకు సంక్షేమంగా ఉండాలంటే టిడిపి సీనియర్ నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడి గెలిచి ఎమ్మెల్యే కావాలని షిరిడి సాయిలో ప్రత్యేక పూజలు చేయించి స్వామిని వేడుకున్నామన్నారు. ఆపద అంటే అరక్షణంలో ముందుండి ఆదుకుంటున్న వ్యక్తి పెరుమాళ్ల జీవానందరెడ్డి అని విద్య, వైద్యం కోసం అనేక ఆర్థిక సహాయాలు ఆలయాల నిర్మాణాలు కోసం విరాళాలు ఉచిత ఆంబులెన్స్ కైలాస రథాలు, బస్సులు మినరల్ వాటర్ ట్యాంకులు గుత్తి పామిడి ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు వారి సహాయకులకు ఉచిత అన్నదాన కార్యక్రమం ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్న పిజెఆర్ ట్రస్టు అధినేత పెరుమాళ్ల జీవానంద రెడ్డి, ఎమ్మెల్యే అయితే గుంతకల్లు నియోజకవర్గం రూపురేఖలను మార్చి చరిత్ర సృష్టిస్థారన్నారు. మునుపెన్నడూ లేని విధంగా గుంతకల్లు నియోజకవర్గానికి అభివృద్ధి చేస్తారన్నారు.

← పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

రాయలచెరువు రైల్వేస్టేషన్‌పై చిన్నచూపు..!

- ప్రధానరైళ్ల నిలుపుదలకు మొండిచేయి..!
- వెంటాడుతున్న అభద్రత, అసౌకర్యాలు..!

రాయలచెరువు(తాడిపత్రి),ఆగస్టు8, ప్రభాతవార్త
జిల్లా అంతటికీ తాడిపత్రి నియోజకవర్గంలోనే నాలుగు సిమెంటు పరిశ్రమలుండగా వాటిలో రెండు యాడికి మండలంలోనే ఉండటం విశేషం. అలాంటి యాడికి మండలంలో వాణిజ్య కేంద్రంగా పేరొందిన రాయలచెరువు రైల్వేస్టేషన్‌లో ప్రధాన రైళ్లను నిలపకపోతుండటంపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని సిమెంటు పరిశ్రమలతో పాటు రాయలచెరువులోని పరిశ్రమల్లోనూ ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఉపాధి పొందుతున్నారు. యాడికి మండలంలోని గ్రామాలకు చెందిన విద్యార్థులతో పాటు పెద్దవడుగూరు, పెద్దపప్పూరు, ప్యాపిలి మండలాలకు చెందిన విద్యార్థులు విజయవాడ,హైదరబాద్,తిరుపతి వంటి నగరాలకు వెళ్లాలంటే ఈ రైల్వేస్టేషనే పెద్దదిక్కు. ఇటీవల రైల్వేబోర్డు కొన్ని స్టేషన్లలో రైళ్లను ఆపుతూ ఆదేశాలిచ్చి రాయలచెరువు రైల్వేస్టేషన్‌కు ఆ అవకాశం కల్పించకపోవడం పట్ల స్థానికులు మండిపడుతున్నారు. రైల్వే ఉన్నతాధికారులకు, ప్రజా ప్రతినిధులకు రాయలచెరువులో రైళ్లను ఆపాలని విన్నవించినా అధికారులు ఏ మాత్రం అవకాశం కల్పించని తీరుపై ప్రయాణికులు మండిపడుతున్నారు.

కోవిడ్ పేరుతో కోతకోశారు..!
కోవిడ్ కంటే ముందు వరకు రాయలచెరువు స్టేషన్‌లో తిరుపతి-హుబ్లి ప్యాసింజర్ రైలుతో పాటు చెన్నై-ముంబయి ఎక్స్‌ప్రెస్(మెయిల్), సికింద్రాబాద్-చెన్నై ఎక్స్‌ప్రెస్(ఎగ్మోర్)రైళ్లు ఆగుతూ ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉండేవి. ధర్మవరం-విజయవాడ రైలును కూడా ఇక్కడ ఆపగలిగితే విద్యార్థులకు, రాజధానికి వివిధ పనుల మీద వెళ్లే వ్యాపారులకు మరింత సౌకర్యంగా ఉంటుందని ఆశిస్తున్న స్థానికులకు నిరాశే ఎదురైంది. మొత్తం రైళ్లను రద్దు చేసి కేవలం తిరుపతి-హుబ్లి ప్యాసింజర్ రైలును మాత్రం ఇక్కడ ఆపుతున్నారు. నగరాలకు వెళ్లాలంటే వేళకాని వేళల్లో 30 కి.మీ. దూరమున్న తాడిపత్రికో, గుత్తికో వెళ్లి రైలు ఎక్కాల్సి వస్తోందని మండల వ్యాప్త ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాయలచెరువులో పూర్వం ఆగే రైళ్లను పునరుద్ధరించాలని డీఆర్ఎమ్‌ను కోరుతున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వెంటాడుతున్న అభద్రత, అసౌకర్యాలు..!
సిమెంట్ పరిశ్రమలకు అవసరమైన బొగ్గును రాయలచెరువు స్టేషన్‌లో దిగుమతి చేయడంతో పాటు ఇక్కడి నుంచి డోలమైట్ ఖనిజాన్ని కూడా ఒకప్పుడు తరలించేవారు. ఈ స్టేషన్‌లో కొళాయిల నిర్వహణ, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రయాణికులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఇక ఈ స్టేషన్‌లో దిగుమతి చేసిన బొగ్గును యథేశ్చగా ఆటోల్లో డోన్‌కు తరలిస్తున్నా రైల్వే అధికారులు చోద్యం చూస్తుండటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల రాయలచెరువు ఆదర్శ పాఠశాల సమీపంలో రైల్వే ట్రాక్ మరమ్మతుల సందర్భంలో సిబ్బంది చేసిన పొరపాటు ఒడిస్సా సంఘటనను తలపించే రైలు ప్రమాదానికి కారణమయ్యేదని, సదరు రైలు ఇంజిన్ డ్రైవర్ అప్రమత్తతో వ్యవహరించడంతో తృటిలో తప్పిన పెను ప్రమాదం గురించి సర్వత్రా చర్చసాగుతోంది. 'ఎస్' ఆకార మలుపు వద్ద ట్రాక్‌మెన్‌లు మరమ్మతులు చేపడుతూ రైళ్ల రాకపోకల సమాచారం గమనించడానికి నిర్దేశించిన ట్రాక్‌మెన్ నిర్లక్ష్యంతో బాలాజీ ఎక్స్‌ప్రెస్ రాకను గమనించకపోవడం చర్చనీయాంశంగా మారింది. మరమ్మతుల సమాచారం తెలియక సదరు రైలు వేగంగా వెళ్లిపోవడం, ట్రాక్‌లు సక్రమంగా లేకపోయినా డ్రైవరు చాకచక్యంగా వ్యవహరించడంతో ఆ ట్రైన్‌కు పెద్ద ప్రమాదమే తప్పిందని, దీనికి కారణమైన వారిపై విచారణ సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా రైల్వే ఉన్నతాధికారులు రాయలచెరువు రైల్వే స్టేషన్‌పై చిన్నచూపు చాలించాలని, పూర్వపు రైళ్లను పునరుద్ధరించి, అభద్రతను, అసౌకర్యాలను దూరం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

02ATP27_02ATP27.qxd 08-08-2023 PM 10:44 Page 1

హనకనహాల్ గడప గడపకు రానున్న విప్ కాపు

కణేకల్,ఆగస్టు 8,ప్రభాతవార్త: ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మండల పరిధిలోని హనకనహాల్ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బుధవారం పాల్గొననున్నట్లు మండల వైసీపీ కనీకవనర్ ఆలూరి చిక్కన్న పేర్కొన్నారు.కావున ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖల అధికారులు,వాలంటీర్లు,సచివాలయ సిబ్బంది,జడ్పిటిసి,ఎంపీపీ,వైస్ ఎంపీపీలు,గ్రామ సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,సచివాలయ కనీకవనర్లు,వైసీపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు ప్రతి ఒక్కరు సామాజిక దూరం పాటిస్తూ మాస్క్ ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

స్టేట్ బ్యాంక్ పూర్వ మేనేజర్ అవినీతి,ఆలస్యంగా వెలుగులోకి

రాయదుర్గం,ఆగస్టు 8,ప్రభాతవార్త: రాయదుర్గం స్టేట్ బ్యాంక్‌లో పూర్వ మేనేజర్ ఎస్ఎల్ఎన్.ఫణికుమార్ ఖాతాదారుల సోమ్ము సుమారు కోటి ముప్పై లక్షలు పక్కదారి పట్టించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.మేనేజర్ ఫణికుమార్ అక్రమాలు, చీటింగ్ గుర్తించిన బ్యాంక్ ఉన్నతాధికారులు విచారణ జరిపి అతని మోసంపై రాయదుర్గం పోలీసులకు పిర్యాదు చేశారు.రీజనల్ మేనేజర్ వెంకటేశ్వరరావు పిర్యాదుతో కేసు నమోదు చేసిన యూపిఎస్ పోలీసులు పరారీలో ఉన్న ఫణికుమార్‌ను ఆరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు.జూన్ 21న పోలీసు స్టేషన్లో కేసు నమోదు అయినట్లు కేసు దర్యాప్తు చేస్తున్న సిఐ లక్ష్మణ్ మంగళవారం తెలిపారు.బ్యాంక్‌లోనే ఖాతా దారుల సోమ్ము పక్కదారి పట్టడంతో ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు.

స్టేట్ బ్యాంక్ పూర్వ మేనేజర్ ఫణికుమార్

టీడీపీతోనే రాయదుర్గంలో అభివృద్ధి



మాట్లాడుతున్న దృశ్యం

కణేకల్, ఆగస్టు 8,ప్రభా తవార్త: రాయ దుర్గంలో పాతికె ళ్లోలో జరగని అభివృద్ధి కాలవ శ్రీనివాసులు మంత్రిగా ఉన్న హయాంలోనే టీడీపీ పాలనలో అభివృద్ధి జరిగిందని నియోజకవర్గ మహిళాధ్యక్షురాలు బండి భారతి పేర్కొన్నారు.మండల పరిధిలోని బ్రహ్మసముద్రం గ్రామంలో నిర్వహించిన మహాశక్తి కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాయదుర్గం ఎమ్మెల్యేగా, ప్రభుత్వవిప్‌గా,మంత్రిగా ఉన్న కాలవ శ్రీనివాసులు రాయదుర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు.మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలచిన కాపు ప్రజలకు ఉపయోగపడే ఒక్క అభివృద్ధి కార్యక్రమం అయిన చేశావా?అంటూ ప్రశ్నించింది.అసత్య ఆరోపణలు,కాలవ శ్రీనివాసులు చేసిన అభివృద్ధిపై విమర్శలు చేయడం మానాలని హితవు పలికింది.టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధిపై ప్రతి సోమవారం కాలవ శ్రీనివాసులు విడుదల చేస్తున్న సెల్ఫీ వీడియో చూసి కాపు నకు మతి భ్రమించిందన్నారు.రాబోయే సాదారణ ఎన్నికల్లో కాపు రాయచంద్రారెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలేప్ప,క్లస్టర్ ఇంచార్జ్‌లు ఆనంద్ రాజు,మారుతీ,రామప్ప,రమేష్,కౌన్సిలర్లు బుళ్లారి జ్యోతి,కురుబ ప్రశాంతి,బీగాల ఉమా,సుమలత,ప్రహ్లాద తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లజోడులు పంపిణీ

విద్యార్థులకు కళ్లజోడులను అందజేస్తున్న దృశ్యం

శెట్టూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త : స్కూల్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా జనవరిలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా కంటిచూపు మందగించిన పిల్లలకు ఆప్తాల్మిక్ వైద్యులు వెంకటరమణ, శెట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను, కస్తూర్బా పాఠశాలలోనూ, యాటకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనూ విద్యార్థులకు కళ్లజోడు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఫిరోజ్, చంద్రమౌళి, కెజిబివి ఇన్‌చార్జ్ యస్ఓ, హెల్త్ అసిస్టెంట్ జాన్‌సన్, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిరుత పులి దాడిలో గొర్రెలు మృతి

చిరుత దాడిలో మృతి చెందిన గొర్రెలు

కంబదూరు,ఆగస్టు 8,ప్రభాతవార్త: చిరుత పులి దాడిలో 25 గొర్రెలు మృతి చెందిన సంఘటన కంబదూరు మండల పరిధిలోని అచ్చంపల్లి గ్రామ శివార్లలో చోటు చేసుకుంది.ఎవరు లేని సమయంలో సాయంత్రం నాలుగు గంటల సమయంలో చిరుత పులి దాడా చేసి 25 గొర్రెలను హతమార్చినట్లు గొర్రెల కాపరి ఉప్పర మారెన్న మీడియాకు తెలిపారు.ఈ దాడిలో సుమారు తమకు 2 లక్షల 80 వేల రూపాయలు ఆర్థిక నష్టం వాటిల్లిందని గొర్రెల కాపరి ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్న సెబ్ పోలీసులు

పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్

కంబదూరు,ఆగస్టు 8,ప్రభాతవార్త: మండలం రాంపురం పరిధిలో ఇసుక తరలి స్తున్న ఒక ట్రాక్టర్‌ను మంగళవారం అనంత పురం సెబ్ పోలీసులు పట్టుకున్నారు. అనంత రం ట్రాక్టర్‌ను సెబ్ పోలీసులు కంబదూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఇదే విషయమై పంచాయతీ కార్యదర్శిని ఫోన్‌లో వివరణ అడగగా అనుమతులు ఉన్నాయన్నారు.పూర్తి స్థాయిలో విచిరణ చేపట్టిన తరువాత కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

మరోసారి దేవాదాయశాఖ బోర్డు ఏర్పాటు

రెండవ సారి బోర్డు ఏర్పాటు చేసిన దృశ్యం

హిందూపురం టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

పట్టణంలోని సత్యనారాయణపేట సమీపంలోని శ్రీఅనంత పద్మనాభస్వామి దేవాలయానికి చెందిన స్థలం వివాదాస్పదమైన క్రమంలో సదరు భూమిలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఇటీవల గుర్తుతెలియని దుండగులు బోర్డును తొలగించడంతో మంగళవారం మరోసారి ఆ భూమిలో దేవాదాయశాఖ హెచ్చరిక బోర్డును ఉద్యోగులు ఏర్పాటు చేశారు. ఈ స్థలాన్ని ఎవరైనా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందులో హెచ్చరించారు.

ఆటోడ్రైవర్ బాష అనుమానాస్పద మృతి

మృతి చెందిన బాష

లేపాక్షి, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండలంలోని లయోలా ఉన్నత పాఠశాల సమీపంలో డి.బాష అనే ఆటో డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్ఐ మునీర్‌అహ్మద్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. గుర్తుతెలియని వ్యక్తి బాష ఆటోను బాడుగకు మాట్లాడుకుని కొటిపి రహదారికి వచ్చారు. లయోలా స్కూల్ దాటిన వెంటనే కాస్త దారి పక్కకు తీసుకెళ్లి డ్రైవర్ బాషపై దాడిచేసి చంపివేసి మృతదేహాన్ని అక్కడే పడవేసి ఆటోను దొంగలించుకుని వెళ్లినట్లు తెలిపారు. మంగళవారం ఉదయం పశువుల కాపరులు మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందచేశారన్నారు. వెంటనే స్థలానికిచేరుకుని మృతునివివరాలు సేకరించామన్నారు. డ్రైవర్ బాష హత్యకు గురయ్యాడా తదితర విషయాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆటో డ్రైవర్ బాష భార్య షాను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రాల్లపల్లిలో కేంద్ర బృందం పర్యటన

అంగన్వాడీ కేంద్రాని పరిశీలిస్తున్న దృశ్యం

గుడిబండ, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాళ్లపల్లి సచివాలయం పరిధిలో కేంద్ర బృందం సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాని ,్ అంగన్‌వాడీ కేంద్రంలోని శౌచాలయాలను, గ్రామములో స్కూళ్లలో వినియోగిస్తున్న శౌచాలయాలను సందర్శించి సక్రమంగా వినియోగిస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, శ్రీనివాసులు, పంచాయితీ కార్యదర్శి గోవిందప్ప, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

- సమావేశం పట్ల విస్మయం వ్యక్తం చేస్తున్న ప్రజలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ రామారావు

గుడిబండ, ఆగస్టు 8 ప్రభాతవార్త

మంగలవారం గుడిబండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రాధమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా ముగిసింది. సర్వసభ్య సమావేశంలో ఏమి పనులు జరగనుకొన్నారో ఏమో ప్రజా ప్రతినిధులు అంతంత మాత్రంగానే హాజరయ్యారు. జడ్పిటిసి భూతరాజు కూడా సభ నిర్వహణా తీరుపై అధికారులపై అసహనం వ్యక్తం చేస్తూ సభ మధ్యలోనే వెళ్లిపోయారు. ఎంపిటిసిలు, సర్పంచులు సభ నిర్వహణా తీరుపై అసహనంగా మాట్లాడుకోవడం కనిపించింది. ఇంత వరకూ జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రస్థావించిన అంశాలకు పరిష్కారం లభించలేదంటూ గ్రామాలలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని, ముఖ్యంగా ఎంపిటిసిలు ఉత్సవ మూర్తులుగా నిలిచారనే గుసగుసలు వినిపించాయి. తూతూ మంత్రంగా హాజరైన అధికారులు కూడా సభ ముగియకుండానే మధ్యలోనే వెళ్లిపోవడం పట్ల ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామారావు, తహశీల్దారు నాగభూషణం, అగ్రికల్చర్ ఏఓ వీర నరేష్, ఏపీఓ భార్గవి, ఏపిఎం ముత్యాలప్ప, హౌసింగ్ ఏఈ భానుప్రకాష్, విద్యుత్ ఏఈ విశ్వనాథ్, ఏఓ నారాయణప్ప, సర్పంచులు డియల్ ఎంజారేగౌడ్, తిప్పేస్వామి, లక్ష్మిదేవి, కవిత ఓబన్న, రంగస్వామి, లక్ష్మినారాయణ, ఎంపిటిసిలు రాజన్న, కవిత, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆల్‌బెండజోల్ మాత్రలను హెచ్ఎంలకు అందజేత

కనగానపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం నులిపురుగుల నివారణ కోసం విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలను స్కూల్ హెచ్ఎంలకు ఎంపిడిఓ అలివేలమ్మ, ఎంఈఓ అరుణమ్మ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ అలివేలమ్మ మాట్లాడుతూ.. విద్యార్థులు ఎదుగుదలకు ఈ మాత్రలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. వెంటనే విద్యార్థులకు అందించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవికిరణ్, హెచ్ఎంలు జి.ఆంజినేయులు, మంజునాథ్‌శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంలకు మాత్రలను పంపిణీ చేస్తున్న ఎంపిడిఓ అలివేలమ్మ ఎంఈఓ అరుణమ్మ

మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి నాయకత్వంలోనే ఎవరైనా పని చేయాలి

- వర్గాలు లేవు పార్టీ ఒక్కటే అది టిడిపి

నియోజకవర్గ పరిశీలకుడు పార్థసారథిరెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ పరిశీలకుడు పార్థసారథిరెడ్డి

మడకశిర టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలో వర్గాలు లేవని ఉన్ది ఒక్కటే అని అది టిడిపి పార్టీ అని అందులో సమన్వయకర్తగా నియమించిన తిప్పేస్వామి గుండుమల తిప్పేస్వామి నాయకత్వంలోనే ఎవరైనా పని చేయాలని నియోజకవర్గ పరిశీలకుడు ఏ గ్రేడ్ పరిశీలకుడు గుర్తింపు పొందిన పార్థసారథిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. టిడిపిలో పార్టీ విబేధాలపై ఆయనను ప్రశ్నించగా అందుకు సమాధానం ఇస్తుపై విధంగా సమాధానం ఇచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగాద తాము పర్యటించాలని ప్రతి చోట తిప్పేస్వామి నాయకత్వంలో పని చేయడానికి టిడిపి కార్యకర్తలు ముగ్గు చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో కార్యకర్తలు నాయకులు పాలు నీళ్లలా కలిసిపోయి పనిచేస్తారని కితాబు ఇచ్చారు. తిప్పేస్వామి దళితులను అణగదొక్కుతున్నాడన్న ఆరోపణలు కూడా ఆయన స్పందిస్తూ పార్టీ నాయత్వం ఎప్పుడు సమర్థతను దృష్టిలో పెట్టుకొని నాయకత్వ బాధ్యతలు అప్పజెప్తుందే తప్ప కులాలు మతాలు చూడదని ఆయన తెలిపారు. ఏ గ్రేడ్ అబ్జర్వర్ మడకశిర నియోజకవర్గ అబ్జర్వర్‌గా పని చేస్తున్న పార్థసారథిరెడ్డికి టిడిపి అధిష్టానం గుర్తింపు వచ్చింది. ముఖ్యంగా హౌస్ మ్యాపింగ్, ఓటర్ వెరిఫికేషన్, సాధికార కమిటీ ఏర్పాటు, మై టిడిపి, అటెండెన్స్ తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని ఏ గ్రేడ్ అబ్జర్వర్ గుర్తింపు ఇచ్చినట్లు చెప్పారు.

సికెపల్లి గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

సికెపల్లి గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసుత్న కార్యదర్శి

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండలకేంద్రమైన చెన్నేకొత్తపల్లి గ్రంథాలయాన్ని మంగళవారం ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా గ్రంథాలయానికి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి చెందారు. అనంతరం గ్రంథాలయ పాఠకులను గ్రంథాలయ పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠకులు కోరిన కంపిటేటివ్ పుస్తకాలు రీడర్స్ డిమాండ్ రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలని వాటిని సాధ్యమైనంత తొందరగా తెప్పిస్తామని తెలియజేశారు. అలాగే గ్రంథాలయ సేస్సు వసూలుకు కృషి చేయాలని స్థానిక గ్రంథాలయ అధికారి కృష్ణయ్యను ఆదేశించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గ్రంతాలయాన్ని సద్వినియోగం చేసుకునేలా అలాగే సభ్యత్వం తీసుకునేలా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది నానిస్వామి, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

కర్ణాటక డీజిల్ పెట్రోల్ పట్టివేత

కనగానపల్లి, ఆగస్టు 8 ప్రభాతవర్త

మండలపరిధిలోని భానుకోట గ్రామంలో మంగళవారం కర్ణాటక డీజిల్, పెట్రోల్‌ను ఆటోలో అక్రమంగా తరలిస్తున్న కంబదూరు మండలం కర్తనపర్తి గ్రామానికి చెందిన సత్యనారాయణ చాకలి హరికృష్ణల నుంచి 500 లీటర్ల డీజిల్ 30 లీటర్ల పెట్రోల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై హనుమంతరెడ్డి తెలిపారు. పట్టుబడిన డీజిల్, పెట్రోల్‌ను ధర్మవరం సేల్స్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్‌కు అప్పగిచామని ఆయన తెలిపారు.

శాంతి ర్యాలీ

శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

మణిపూర్ రాష్ట్రంలో శాంతి పునరుద్ధరణ కోసం ర్యాలీ, బెళుగుప్ప మండలం జీడిపల్లిలో శాంతి ర్యాలీ నిర్వహించారు. డ్యామ్‌లో ప్రార్థనలు నిర్వహించారు. రాష్ట్రోత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి, జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవ అధ్యక్షులు చల్లా రాజశేఖర్‌చౌదరి, రొజ్లీ రాజేష్, స్వరూప్, పాస్టర్స్ కోనంపల్లి జకర్య, అజర్య, ఓబధ్య, జాన్ పాల్, రవి, సెలినచౌదరి, ప్రెస్కిల్లా, నివేదిత తదితరులు పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను అందరూ ఆదరించాలి

- రూపా రాజా పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్



చేనేత దినోత్సవ దృశ్యం

ధర్మవరం,ఆగస్టు 8,ప్రభాతవార్త:

ధర్మవరం మండలం చేనేత పరిశ్రమకు ఆదిమూలంగా ఉందని, ధర్మవరంలో నేసిన చీరలు ఇప్పటికే దేశంలోనే రెండో స్థానంలో ఉన్నాయని,ఇటువంటి చీరలను గుర్తించి,చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ అదరించి నప్పుడే చేనేత పరిశ్రమ అభివృద్ధిలోకి రాగలదని మండల పరిధిలోని నాగులూరు గ్రామంలో గల పిసిఎంఆర్ పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ చేనేత దినోత్సవాన్ని ఉపాధ్యాయులు,విద్యార్థుల నడుమ ఘనంగ జరుపుకున్నారు.అనంతరం చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకోని చేనేత రంగంపై వక్తుత్వ,వ్యాసరచన పోటిలను నిర్వహించి,ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇసుక కోసం ఇక్కట్లు

అగళి, ఆగస్టు 8 ప్రభాతవార్త : మండలంలో ఇసుక కోసం సామాన్యులు ఇక్కట్లు పడుతున్నారు. ప్రభుత్వ భవనాలకు, ప్రభుత్వ పనులకు చివరికి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నూతన భవన నిర్మాణానికి ప్రైవేట్ వారు భవనం నిర్మిస్తుంటే దానికి కూడా ఇసుక అనుమతి ఉందికానీ నిరుపేదలు ఇళ్లు, మరుగుదొడ్లు, ఇతరాత్ర ఇంట్లో చిన్నా చితక పనుల కోసం ఇసుక అవసరమైతే వారి కష్టాలు చెప్పనలవి కావు, అగళి మండలంలో మైన్స్ అండ్ జియాలజీవారు ఇంత వరకు ఇసుక రీచ్‌లను గుర్తించ లేదు. అయినా అధికారులు ప్రభుత్వ భనాల నిర్మాణాలకని ఆర్‌బికెలు, వెల్‌నెస్ సెంటర్లు, సచివాలయ నిర్మాణాల కోసమని దాంతోపాటు సిమెంట్‌రోడ్ల నిర్మాణానికి ఇసుక కోసం అధికారులు ఇండెంట్లు ఇస్తున్నారు. రీచ్‌లు గుర్తించి ప్రభుత్వ భవనాలకు ఇండెంట్ ఇవ్వాలి కానీ, రీచ్‌లే లేనప్పుడు ప్రైవేట్ భవనాలు అయితేనేమి, ప్రైవేట్ ఇళ్ల నిర్మాణాలు అయితేనేమి ఇసుకను అమనుమతి ఎలా ఇస్తారని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇళ్లు, మరుగుదొడ్లు, ప్రభుత్వ భవనాలకు ఒకే విధంగా ఇసుక కోసం అనుమతి ఇవ్వాలి కానీ ప్రభుత్వ భవనాలకు మాత్రం ఇస్తున్నామనిచెప్పడం ఏ మేరకు సబబని, ఇళ్లు, మరుగుదొడ్లు, ప్రభుత్వ భవనాలు, సిమెంట్‌రోడ్లునిర్మించుకునే వారికి ఇసుకను అనుమతి ఇవ్వాలని, దానికన్నా ముందు మైన్స్ అండ్ జియాలజీ వారు తప్పనిసరిగా మండలంలో ఇసుక రీచ్‌లను గుర్తించి ఇసుకను వారు కేటాయించిన ధరకు తీసుకునే విధంగా వెసులుబాటు కల్పించాలి. లేదా రీచ్‌లు గుర్తించిన చోట ఇసుకను కొనుగోలు చేసే విధంగా వెసులుబాటునుకల్పించాలి కానీ ఒకరికి అనుమతి ఇవ్వడం, పేదలకు అనుమతులు ఇవ్వకపోవడం ఏంటని మండలప్రజలు ప్రశ్నిస్తున్నారు. చిన్న గోడను నిర్మించాలన్నా ఇసుక కోసం ఎంతో ఇబ్బందులు పడుతున్నామని, పేదలను దృష్టిలో ఉంచుకుని మరుగుదొడ్లు, ఇళ్ల నిర్మాణాలకు ఇసుకను తీసుకుపోయే విధంగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ భవనాలతోపాటు ప్రైవేట్ ఇళ్ల నిర్మాణాలు కూడా ఇసుకను తీసుకునే వెసులుబాటును కల్పించాలని కోరుతున్నారు.

నిడిగల్లు బత్తలపల్లితారు రోడ్డును రిపేరీ చేయండి

తాడిమర్రి, ఆగస్టు 8 ప్రభాతవార్త : తాడిమర్రి మండలం నిడిగల్లు గ్రామం నుంచి నార్సింపల్లికి వెళ్లే తారు రోడ్డును మరమ్మత్తుచేయాలని నార్సింపల్లి గ్రామ ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు. ఈ మార్గం గుండా బత్తలపల్లికి వెళ్తే 3కిలోమీటర్లు తగ్గుతుండటంతో వందలాది వాహనాలు ఈమార్గాన్నే ఎంచుకుంటున్నాయి. దీంతో రాకపోకలు అధికం కావడంతో రోడ్డు అంతా గుంతలుపడి తీవ్ర అసౌకర్యంగా ఉంది. రోడ్డుపై గుంతకలు కనిపించక అతివేగంగా వస్తున్న వాహనాలు అదుపు తప్పి పల్టీ కొడుతున్నాయి. వారంలో కనీసం రెండుమూడు సంఘటనలు జరుగుతున్నాయి, ముఖ్యంగా ఈతమాను వంక మలుపు ఎక్కువగా ఉండడం, అలాగే సోలార్‌ప్లాంట్ సమీపంలో ఉన్న మరొక వంతెన వద్ద ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని కొత్త తారు రోడ్డును వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నేటి నుంచి నా భూమి నాదేశం కార్యక్రమం

గుడిబండ, ఆగస్టు 8 ప్రభాతవార్త : మండలంలో నేటి నుంచి ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా నా భూమి నా దేశం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా నేటి నుంచి నిర్వహిస్తున్న నా భూమి నా దేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను కోరారు. అలాగే ప్రతి పంచాయితీకి ప్రత్యేక అధికారులను నియమిచామని వారు ప్రతి గ్రామంలో ఉన్న స్వాతంత్ర్య సమరయోధులను గుర్తించి వారికి సన్మానం చేయాలని, అదే విధంగా గ్రామాలలో ఉన్న పాఠశాల ప్రాంగణం, అంగన్‌వాడీ, అనువైన ప్రదేశాలలో కనీసం 100 మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పట్టుపంటలో తెగుళ్ల నివారణకు అధికారుల సూచనలు పాటించండి

- సిరికల్చర్ ఆఫీసర్ చంద్రమోహన్‌రెడ్డి

గుడిబండ, ఆగస్టు 8 ప్రభాతవార్త

పట్టుపంటలో తెగుళ్ల నివారణకు అధికారుల సూచనలు సలహాలు పాటించాలని సిరికల్చర్ ఆఫీసర్ చంద్రమోహన్‌రెడ్డి రైతులను కోరారు. ఈ మధ్య కాలంలో జూన్, జులై నెల నుంచి వాతావరణంలో ఉష్ణోగ్రత తక్కువగా ఉండడం, గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉండడం వల్ల మల్బరీ తోటలకు వివిధ రకాల చీడ పురుగులు ఆశించడానికి అనుకూలంగా ఉందని, ముఖ్యంగా హిందూపురం, మడకశిర, పెనుకొండ ప్రాంతాల్లో బ్రాడ్‌మైట్ (పాలీఫ్యాగో టార్సోనిమస్ లేటెస్) అను తెగుళ్లు మల్బరీ తోటలను ఆశించి పట్టు రైతులకు కష్టాన్ని కలుగజేస్తుందన్నారు. కావున అధికారుల సలహాలు, సూచనలు పాటించి ఈ తెగుళ్ల నుంచి పట్టు రైతులు తమ పంటను కాపాడుకోవాలని రైతులను కోరారు.

కుంచిటి వక్కలిగ సమావేశాన్ని జయప్రదం చేయండి

సమావేశంలో పాల్గొన్న కుంచిటి వక్కలిగలు

గుడిబండ, ఆగస్టు 8 ప్రభాతవార్త : తుమకూరు నగరంలోని కుంచమ్రీ ప్యాలెస్‌లో ఆదివారం జరిగే సమావేశానికి మడకశిర నియోజకవర్గంలోని కుంచటి వక్కలిగా కుల బాంధవులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కుంచటి వక్కలిగ నాయకులు కోరారు. మడకశిర కుంచటిగ సముదాయ భవనం ఆవరణంలో మడకశిర తాలూకా కుంచిటిగ సంఘం అధ్యక్షులు బి.అనంతరాజు అధ్యక్షతన వక్కలిగల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అఖిల కుంచిటిగ మహా మండల అధ్యక్షులు రంగహనుమయ్య, వారి పదాధజకారులు పాల్గొని ఈ నెల 13వ తేది ఆదివారం తుమకూరు కుంచమ్రీ ప్యాలెస్‌లో ఓబిసి సమావేశం జరుగుతోందని, ఈ సమావేశం ఉద్దేశాన్ని వివరించి మడకశిర నియోజకవర్గం నుంచి కుంచిటిగ కులబాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాయింట్ సెక్రెటరీ చైదప్ప, కోశాధికారి రంగనాథ్, విశేష గౌరవ అధ్యక్షులు ఉగ్రప్ప, ఆర్.నాగరాజు, డైరెక్టర్లు రాజు, మల్లికార్జున, లోకేష్, లక్ష్మినారాయణ, సిసిగిరి కాంతరాజు, మాజీ గౌరవ అధ్యక్షులు హలుకూరుకాంతరాజు, మాజీ డైరెక్టర్ ఉగ్ర నరసింహా, వరదరాజు, కదిరేపల్లి సర్పంచు నరసింహమూర్తి తదితర కుంచిటిగ కులబాంధవులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు బీఎల్‌వో విధులు వద్దు

- అంగన్‌వాడీ వర్కర్ల సంఘం నాయకుల డిమాండ్

బళ్లారి, ఆగస్టు08, ప్రభాతవార్త ; అంగన్‌వాడీ కార్యకర్తలు ఇప్పటికే తమ కార్యం పరిధికి మించి విధులు నిర్వహిస్తున్నారని, ఎన్నికల్లో అంగన్‌వాడీ కార్యకర్తల్ని బీఎల్ఓ విధుల నుంచి తొలగించాలని రాష్ట్ర అంగన్‌వాడీ వర్కర్ల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సంఘం అధ్యక్షురాలు బి.ఉమాదేవి తదితర నాయకులు స్థాని

త్యాగానికి ప్రతీక మొహరం - ఘనంగా మొహరం వేడకలు

రాప్తాడు, ఆగస్టు 8 ప్రభాతవార్త

కులమతాల కతీతంగా ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో మొహరం పండుగను రాప్తాడు మండల కేంద్రంలోని మొహరం వేడుకలను గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం పెద్ద సెరిగత్తులో భాగంగా పీర్లను గ్రామంలో ఊరేగిందచి ఉత్సవాలను జరుపుకోగా కులమతాలకు అతీతంగా అందరూ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఫీర్ల చావిడిలోపీర్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మిందువులు ముస్లింలు కలిసికట్టుగా పీర్ల ఎదుట డప్పులతో ఆడి పాడిన అలాయ్ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. తెల్లవారు జామున మొహరం వేడుకల్లో భాగంగా పీర్ల సవారితో గ్రామ వీధుల్లోకి రాక భక్తులు దారి పొడవునా నీరు పోసి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం సాయంత్రం నిమజ్జనంకు సమీప వాగుకు తరలించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. కులమతాలకు రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ కలిసి కట్టుగా జరుపుకునే పండుగ పీర్ల పండుగ అని తెలియజేశారు. గ్రామం లోని, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తాదులు వెండి గొడుగు, చెక్కెర, బెల్లం, పూలమాలలు పీర్లకు సమర్పించి, తమ కోరికలు తీర్చుకు న్నారని తెలి జేశా రు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బంధువులతో గ్రామం మొత్తం కళకళ లాడుతూ సంతో షంగా మొహరం వేడుకలు జరుపుకు న్నారు. పీర్ల పండు గకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు. గ్రామంలో ఏ వివాద సంఘటనలు జరగ కుండా ఎస్సై పివై. ఆంజినే యులు, గట్టి బందో బస్తు నిర్వహించారు.

మొహరం వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

టీచర్లకు జీతాలు ఇవ్వరా..?

- బదిలీలు చేశారు.. జీతాలు మరిచారు - టీచర్ల జీతాలుచెల్లింపులో నిర్లక్ష్యం వద్దు
- రాష్ట్ర స్టేట్ ఎంప్లాయీస్ అసోషియేషన్ అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

జూన్ నెలలో బదిలీలు, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు, మండలం విద్యాశాఖ అధికారులకు రెండు నెలలు గడుస్తున్నా కూడా జీతాలు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంప్లాయీస్ అసోషియేషన్ అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్‌విమర్శించారు. ఉపాధ్యాయుల కేడర్ స్రెంత్‌ను సాకుగా చూపించి రెండు నెలలుగా జీతాలు ఇవ్వకుం డా ఉండడం ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం అన్నారు. ఉపాధ్యాయుల కేడర్ స్రెంట్ సరిచూసుకోకుండా ఉపాధ్యాయుల పోస్టులు సర్దుబాటు చేయ డం వల్ల దాదాపు 60వేల మంది టీచర్లు జీతాలు రాక ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ఉపాధ్యాయులు నెల వారి ఖర్చులు, బ్యాంకు కంత లు చెల్లించకపోవడం వల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి గురి కావాల్సి వస్తుద న్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ సమస్యను త్వరితగతిన పరిష్కారిం చడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

పామిడి, ఆగస్టు 08 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ పరిదిలోని పి.కొండాపురం గ్రామానికి చెందిన తాడికొండ జమ్మన్న మృతి చెందగా ఆయన కుటుంబానికి వైఎస్ఆర్ భీమా పథకం తక్షణ సహాయం కింద రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం మెప్మా టిఎంసీ చంద్రశేఖర్, సచివాయ అడ్మిన్ సురేంద్ర, వెల్ఫేర్ అంజినేయులు, వైసీపీ 1వ వార్డు ఇన్‌చార్జ్ మునగల రంగనాయకులు అందజేశారు. వైఎస్ఆర్ భీమా పథకంలో సభ్యులు కావటం తో మృతుని కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.10 వేలను అందిం చటం జరిగిందని త్వరలోనే ప్రభుత్వం నుండి రూ.90 వేల ఆర్థిక సహాయం నామి ని అయిన మృతుని బార్య లక్ష్మి బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని తెలియజేశారు. వైఎస్ఆర్ భీమా పథకంలో ఇన్సూరెన్స్ చెల్లించటం ద్వార ఎలాంటి ప్రమాదం జరిగినా ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం వస్తుంద న్నారు. మృతుడు తాటికొండ జమ్మన్న భీమా ఇన్సూ ఎన్స్‌ను చెల్లించటం ద్వార ఆయన కుటుంబానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందుతుం దని వారు వెల్లడించారు. ఇదిలావుండగా ప్రభుత్వం అందిస్తున్న తక్షణ ఆర్థిక సహాయం రూ.10 వేలతో పాటు గ్రా మానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు సునీల్‌కుమార్‌రెడ్డి రూ.10 వేలను పార్టీ ఇన్‌చార్జ్ మునగల రంగనాయకులు చేతులమీదుగా మృతుని కుటుంబానికి అందజేయటం గమనార్హం. వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న దృశ్యం.

ప్రజా యుద్ధ నౌక నీ మాట ఆట పాట మరువలేము

- గద్దర్ భౌతికకాయానికి ఘనంగా నివాళులు అర్పించిన జెఎసి సాకే హరి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

ప్రజా వాగ్గేయకారుడు యుద్ధ నౌక గద్దర్ మాట ఆట పాట ఎప్పటికీ మర్చి పోలేమని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. సోమవారం ప్రజా గొంతుక పీడితుల స్వరం ఆగిపోయిందని తెలుసుకుని గద్దర్ పార్థిక దేహానికి హైదరాబాద్ మహా నగరంలోని ఎల్బి స్టేడియం ఘనంగా సాకే హరి నివాళులర్పించారు. అనంతరం గద్దర్ అంత్యక్రియలు నిర్వహించడానికి ఉరెగిపుంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ అమరుల స్తూపం, ట్యాంక్ బండ్ మీదుగా గద్దర్ నివాసానికి అల్వాల్ చేరుకుంది. అక్కడి నుంచి చివరికి మహాబోది పాఠశాలలో కుటుంబీకులు ఆత్మీయుల మధ్య ప్రభుత్వ లాంఛ నాలతో కార్యక్రమం పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జేపి జేఏసి నాయకులు గంపన్న మారుతి రేకుల కుంట రామాంజినేయులు, రామకృష్ణ, గణేష్ నాయక్ పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

నేడు ఆదివాసి దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు ఆదేశాను సారం ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఈ నెల 9న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10:30 గంటలకు సాయి నగర్‌లోని డా.బిఆర్.అంబేద్కర్ భవనంలో నిర్వహిస్తున్నట్లు డిటిడబ్ల్యూఓ అన్నా దొరై సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలో ప్రభుత్వ అధికారులు, గిరిజన నాయకులు, కార్యక్రమమునకు హాజరు కావాలని కోరారు.

ఫీజులను వడ్డీల రూపంలో వసూలు చేస్తున్న ఏరా ఇంటర్నేషనల్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

- ఏఐఎస్ఎఫ్ నాయకులు

నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

అనంతపురం నగర శివారులో ఉన్న ఏరా ఇంటర్నేషనల్ పాఠ శాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్ష రూపా యలు ఫీజులు వసూలు చేయడమే కాక, ఫీజు చెల్లించడం ఆలస్యమైతే వడ్డీతో ఫీజులు వసూలు చేయడాన్ని నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేయడం జరిగి ంది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఈ కుళ్లాయి స్వామిజీ చిరంజీవి మాట్లాడుతూ.. కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లాలో ఫీజులు కట్టడానికే విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిస్థితి ఇలా ఉంటే వినూత్నంగా అందరికంటే ఒక అడుగు ముందుకేసి ఏరా పాఠశాల యాజ మాన్యం వడ్డీతో ఫీజులు వసూలు చేయ డాన్ని ఖండిస్తున్నామన్నారు. వెంట నే పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో ప్రత్యక్షంగా డీఈఓ కార్యాలం ముట్టడిస్తామం అని సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు వంశీ, పటాస్ బాలాజీ ఆఫీస్ రఘువరణ్ ఆనంద్ రాజు సందీప్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

కేంద్ర కార్మిక సంఘాలు మానవహారం

- మోదీని గద్దెదింపండి, దేశాన్ని కాపాడండి

నిరసన తెలియజేస్తున్న నాయకులు

అనంతపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త బ్యూరో

కేంద్ర, కార్మిక సంఘాల ఆగస్టు 9న దేశ వ్యాప్తంగా తలపెట్టిన ధర్నా లను జయప్రదం చేయాలని కోరుతూ శ్రీకంఠం సర్కిల్‌లో మానవ హారం నిర్వహించారు. దాదాపు 40 నిమిషాలపాటు మానవ హారం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్‌టి యు సంఘాల జిల్లాప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, జె.రాజారెడ్డి, యేసురత్నం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ స్థలంలో 13 లక్షల ఖాళీపోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ ఆపాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, ప్రతి కార్మికుడికి కనీస వేతనం 26,000 అమలు చేయా లని, సుప్రీం కోర్టు తీరు ప్ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రైతాంగ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, వీటితోపాటు పలు డిమాండ్లను చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగభూషణ, వెంకట నారాయణ, ఏటిఎం నాగరాజు, శ్రీనివాసులు, ఎర్రిస్వామి, తిరుమలే ష, ఆదినారాయణ, చీమల ప్రకాష్‌రెడ్డి, ఇస్మాయిల్, ఏఐటియుసి నాయకు లు రాజేష్‌గౌడ్, కృష్ణుడు, ఐఎస్‌టియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకండి

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

నార్పల రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త

ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయ రాదని డాక్టర్లు సూచించారు. మండ ల కేంద్రంలోని తిక్కస్వామి ఆలయ ంలో మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, నార్పల శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో అనం తపురం మార్క్ గుండె ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అమర్‌మహేష్ సహ కారంతో మంగళవారం ఉచిత గుండె వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వైద్యశిబి రానికి హాజరైన 230 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భ ంగా డాక్టర్ అమర్‌మహేష్ మాట్లాడుతూ వయసు పైబడిన ప్రతి ఒక్కరు తప్పకుండా గుండె పరీక్షలు చేయించుకో వాలన్నారు. అదేవిధంగా ఈసిజి, ఎకో టెస్ట్ వంటివి చేయించుకోవడం మంచిదన్నారు. అనంతరం నార్పల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ వాతా వరణం మార్పు చెందడం వల్ల అనేక రోగాలు వస్తున్న నేపథ్యంలో గుండెకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు మార్క్ గుండె ఆసుపత్రి నిపుణులను సంప్రదించి వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. అనంతరం వైద్యశిబిరానికి వచ్చిన డాక్టర్లను సత్యనారా యణరెడ్డి శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్డియాలజిస్ట్ డాక్టర్ హర్షత్, జనరల్ మేనేజర్ విష్ణు వర్ధన్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ బాబురావు, ఉపసర్పంచు గువ్వల శ్రీరాములు, డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు పల్లె భాస్కర్‌రెడ్డి, మన్నిల శివయ్య, చికెన్ గోపాల్, బరిక నరసింహ, శివ, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ గిరిజన ఆదివారి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

- వైఎస్ఆర్‌సిపి జిల్లాప్రధాన కార్యదర్శి రవికుమార్‌నాయక్

ఎం.రవికుమార్‌నాయక్

శింగనమల, ఆగస్టు 8 ప్రభాతవార్త

ఈ నెల 9వ తేది బుధవారం జిల్లా కలెక్టర్ గౌతమి, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జరగబోయే ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయాలని వైసిపి జిల్లా ఎస్టీ జిల్లాప్రధాన కార్యదర్శి రవికుమార్‌నాయక్ కోరారు. మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గిరిజనులకు బుధవారం పండుగరోజు అని, జిల్లా కేంద్రంలోని సాయినగర్ 8వ క్రాస్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనంలో గిరిజన జిల్లా అధికారి అన్నాదొర ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రపంచ గిరిజన ఆదివారి దినోత్సవానికి జిల్లా నలుమూలల నుంచి గిరిజనులు, గిరిజన ప్రజా ప్రతినిధులు సంఘ నాయకులు వేలాదిగా తరలి వచ్చి సభను జయ ప్రదం చేయాలని ఆయన కోరారు.

భక్తి శ్రద్ధలతో మొహర్రం వేడుకలు

కూడేరు,ఆగస్టు 8,ప్రభాతవార్త: కరుట్లపల్లి పీర్ల చివడి ఆధ్వర్యంలో మొహరం వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు.గత కొన్ని రోజులుగా మొహరం వేడుకలను వివిధ రూపాలలో ప్రత్యేక పూజలను చేశారు.అనంతరం అగ్ని గుండం ద్వారా తమ భక్తిని చాటుకొని,పుర వీదుల్లో ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహించారు.ప్రతి సంవత్సరం మొహరం పండుగను హిందూ,ముస్లింలు అనవాయితిగా జరుపుకుంటారు.పీర్లను ప్రత్యేక అలంకరణతో చేసిన వైభవం భక్తులను ఎంతగానో ఆకట్టుకుందని,చెక్కర చదివింపులు చేసి భక్తులకు పంపిణి చేశారు,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో పటిష్ట భద్రత నడుమ మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి.

కన్నతల్లి కర్కషత్వం ఆడ శిశువును ముల్లకంపల్లో వదిలి వెళ్లిన వైనం

- ఆదరించి ఆసుపత్రిలో చేర్చిన సర్పంచు ఆశాబి

అనంతపురం సిటీ, ఆగస్టు 8 ప్రభాతవార్త

ఓ కన్నతల్లి కర్కశత్వమో.. విధిలేని పరిస్థితో తెలియదు కానీ ఆడ శిశువును ముల్లపొదల్లో వదిలి వెళ్లడం అందరినీ కలచి వేసింది. అనంతపురం నగర శివారులోని రాజీవ్‌కాలనీ పంచాయితీ పరిధిలోని పొట్టి శ్రీరాములు కాలనీలో మంగళవారం ఉదయం ముళ్లపొదల్లో వదిలి వెళ్లిన ఆడ శిశువును స్థానికులు గుర్తించారు. అప్పుడే పుట్టిన శిశువును వస్త్రాలలో చుట్టి పడేసి వెళ్లిన విషయాన్ని గమనించిన స్థానికులు సర్పంచు ఆశాబి తో పాటు స్థానిక వైద్య సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. అల్లారు ముద్దుగా ఉన్న చిన్నారిని చూసిన మహిళలు ఎవరన్నా పిల్లలు లేని వారికి ఇచ్చి ఉంటే పెంచుకునే వారు కదా ఇంత కర్కశ నిర్ణయం ఆ తల్లి ఎందుకు తీసుకుందని అంటూ శాపనార్థాలు పెట్టారు. శిశువును సర్పంచు ఆశాబి స్వయంగా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చిన్న పిల్లల ఆసుపత్రిలో చేర్పించారు. శిశువును పరిశీలించిన వైద్యులు ఆరోగ్యంగానే ఉందని, మరో 10 రోజులపాటు అబ్జర్వేషన్‌లో ఉంచాలని అడ్మిషన్ చేసుకున్నారు. ఏది ఏమైనా నవ మా సాలు మోసి కన్న తల్లి కర్కశంగా ముళ్ల పొదల్లో వదిలి వెళ్లడానికి ఆడ శిశువు అన్న భావన కారణ మా.. వివా హేతర సంబంధాలు కారణమా అన్న చర్చ అక్కడి స్థాని కుల్లో మొదలైంది.

ముళ్ల పొదల్లో వదిలి వెళ్లిన శిశువు

శిశువుని తీసుకెళ్తున్న సర్పంచు ఆశాబి, మహిళలు

నాభూమి.. నాదేశం శిలాఫలకాల ఆవిష్కరణ

- ఏపిఓ శ్రీదేవి

శింగనమల, ఆగస్టు 8 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద బుధవారం మండల పరిధిలోని ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా నాభూమి–నాదేశం నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయితీలు నా భూమి నాదేశం శిలా ఫలకాల ఆవిష్కరణ నిర్వహిస్తున్నట్లు ఎపిఓ శ్రీదేవి తెలిపారు. మంగళవారం ఆమె పత్రికా ప్రకట న విడుదల చేస్తూ నా భూమి–నాదేశం కార్యక్రమం కింద శిలా ఫలకాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయితీ సర్పంచులు, ఎంపి టిసిలు, వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొనాలన్నారు. 9వ తేది బుధవారం లోలూరు, నాగలగుడ్డం తాండ, శింగనమల, చక్రాయుపేట, సలకం చెరువు, నాయినవారిపల్లి, కొరివిపల్లి, రాచేపల్లి, నిదనవాడ, గుమ్మేపల్లి, 10వ తేది గురువారం ఆకులేడు, వెస్ట్ నర్సాపురం, పెరవలి, జులకాలువ, తరిమెల, కల్లుమడి, మట్లగొంది, సోదనపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

రాష్ట్ర నూతన నాటక అకాడమి చైర్మన్‌గా సిహెచ్.ప్రమీళ

శింగనమల, ఆగస్టు 8 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్‌గా మండళ పరిధిలోని సి.బండమీదపల్లి గ్రామానికి చెందిన సిహెచ్.ప్రమీళను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఓ విడుదల చేసింది. రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్‌గా తనకు అవకాశం కల్పించినందుకు సిహెచ్.ప్రమీళ, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి, రాష్ట్ర విద్యా సలహాదారులు ఆలూరి సాంబశివారెడ్డికి, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సిహెచ్.ప్రమీళ

చిరంజీవిని విమర్శించే స్థాయి వైసీపీ మంత్రులకు ఎక్కడింది

- చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్

అనంతపురం అర్బన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

మెగాస్టార్ చిరంజీవి విమ ర్శించే స్థాయి వైసీపీ మంత్రు లకు ఎ క్కడుంది. అందరూ బాగుండాలని భావించే అందరి వాడు చిరంజీవి అయితే.. అందలమెక్కించిన ప్రజలను పాతాళా నికి తొక్కుతున్న వైసీపీ మంత్రు లు ఎక్కడ. సినీ పరిశ్రమ కార్మికుల పక్షాన మెగాస్టార్ చిరంజీవి మాట్లాడితే.. ఎందుకు వైసీపీ మంత్రులు ఉలికిపాటుకు గురవుతు న్నారనిచిరంజీవి యువ త రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్ అన్నారు. సినీ పరిశ్రమకు ప్రత్యక్ష ంగా, పరోక్షంగా అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న మెగాస్టార్‌చిరంజీవి కార్మికులకు అండగా నిలిచే ప్రయత్నం చేస్తుంటే వైసీపీ మంత్రులు లేనిపోని రాద్ధాంతం చేసే ప్రయత్నం చేయడం సిగ్గు చేటు అన్నా రు. ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉంటున్న చిరంజీవి విషయంలో మాజీ మంత్రి పేర్ని నాని, రాజకీయ విమర్శలు చేసే ప్రయత్నం చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అని భవాని రవికుమార్ అనానరు. సినీ కార్మికులకు ఎప్పటికీ మెగా కుటుంబం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

అధైర్య పడకండి పార్టీ అండగా ఉంటుంది

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

మదనపల్లి, పుంగనూరు ఘటనలో పోలీసులు అక్రమ అరెస్టుల నేపథ్యం లో బాధిత కుటుంబాలను మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పరామర్శి ంచా రు. మంగళ వారం మదనపల్లి పుంగనూరు నియో జకవర్గాల్లో పర్యటించారు.

అధైర్య పడకండి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశా ల మేరకు అనంతపురం మాజీ శాసన భ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి గత రెండు రోజులుగా మదనపల్లిలో ఉంటూ అక్రమ అరెస్టు బాధిత కుటుంబాలను ఓదారు స్తున్నారు. ఈ ఘటనలో దాదాపు 200 మంది కార్యకర్తలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. కార్యకర్తలు వారి కుటుం బాల్లో ధైర్యం నింపు తూ, పార్టీ అధినేత ఇచ్చిన ఆదేశాలను పాటిస్తున్నా మన్నారు. పరామరి శించిన వారిలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకట నారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు కూచి హరి, గోపాల్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

పుంగనూరు ఘటనలో అక్రమ కేసులు బనాయించిన వారి కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న ప్రభాకర్‌చౌదరి

నూతన గృహప్రవేశ కార్యక్రమంలో సర్పంచ్

గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్

అనంతపురం రూరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయతిలోని వైఎస్ఆర్‌సిపి నాయకుడు వెంకటేష్ నాయక్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, పంచాయతీలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ కార్మికులు, సచివాలయ సిబ్బంది హాజరై వెంకటేష్ నాయక్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

చిరు వ్యాపారుల వ్యాపార అభివృద్ధికి పీఎం స్వానిధి గొప్ప అవకాశం - నగర మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త

నగరంలోని చిరు వ్యాపారుల వాయపార అభివృద్ధికి సీఎం స్వానిధి, జగనన్న తోడు వంటి పథకాలు గొప్ప అవకాశం కల్పిస్తాయిని నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. సిఎం స్వానిధి వర్క్ షాప్‌లో భాగంగా అవేర్‌నెస్, ఫెలిసేషన్ సమావేశాన్ని నగర పాలక సంస్థ అదనపు సమావేశ భవనంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయ భాస్కర్‌రెడ్డిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా నగర మేయర్ మహ్మద్ వసీం మాట్లాడుతూ.. గతంలో చిరు వ్యాపారులు తమ వ్యాపారాలు కోసం రోజువారి వడ్డీలకు రుణాలను తీసుకుని తిరిగి చెల్లించేందుకు ఇబ్బ ందులు ఎదుర్కొనే వారన్నారు. చిరు వ్యాపారులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం స్వానిధి, జగనన్న తోడు వంటి పథకాలు వడ్డీ లేకుండా, ఎలాంటి పూచి లేకుండా రుణాలను అందిస్తున్నాయన్నారు. చిరు వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకుని తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే మరింత అదనంగా రుణాలను బ్యాంకర్లు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి విజయలక్ష్మి, అదనపు కమిషనర్ రమణారెడ్డి, కార్పోరేటర్లు అనిల్‌కుమార్‌రెడ్డి, కమల్ భూషణ్, అనిల్‌కుమార్‌రెడ్డి, సైపుల్లా బేగ్, ఇషాక్, కార్యదర్శి సంగం శ్రీనివాసులు, మెప్మా సిబ్బంది జ్యోతి, శ్రీనివాసులు, వైసీపీ నాయకులు ఖాజా, శీనా, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

భూముల రీ సర్వే పై అవగాహన సదస్సు

రీ సర్వే పై అవగాహన కల్పిస్తున్న తహశీల్దార్ రమాదేవి

బుక్కరాయసముద్రం, ఆగస్టు 8 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని చెన్నంపల్లి గ్రామంలో మంగళవారం తహశీల్దార్ రమా దేవి ఆద్వర్యంలో భూముల రీ సర్వే పై గ్రామస్తులకు అవగా హన కార్యక్రమం నిర్వహిం చా రు. ఈ సందర్భంగ వారు మాట్ల డుతూ రీ సర్వే ఎలాచేస్తారు దాని వలన ప్రజలకు ఎటువంటి ఉప యోగాలు కలవో వివరించారు. రీ సర్వే వంద సంవత్సరముల తరువాత జరుగుచున్న సర్వే కావున రైతుల ందరు సర్వే జరిగే రోజున వారి పొలంలో హాజరయి వారి గట్లను తెలియ జేసి సర్వే సిబ్బందికి సహకరించాలని తెలియ జేశారు.దీనివలన హద్దులు సమ స్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఇది పూర్తిగా ఉచితంగా జరిగే సర్వే అని దీనికోసం ప్రజలు ఎవరూ సచి వాల యంలో కాని మీసేవలో కాని ఎలాంటి దరఖాస్తు చేసుకోవలసిన అవస రం లేదని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆర్ఎస్‌డిటి నారా యణస్వామి, మండల సర్వేయర్ రఘు నాథ్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంధ్య, విఆర్ఓ రాధ,సింగిల్‌విండో చైర్మన్ గువ్వల పెద్దవెంకటరెడ్డి, గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ

శింగనమల, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితుల కారణంగా పొలాలు బీడు పెట్టుకున్న రైతులు ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో విత్తుకోవడానికి ప్రత్యామ్నాయ పంటలైన కొర్ర, ఉలవ, పెసర వంటి పంటల విత్

పాఠశాలలు అంగన్‌వాడి కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి

- రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మెన్ విజయ్‌ప్రతాప్‌రెడ్డి

- టిసి ఉన్నత పాఠశాల, నెహ్రూనగర్ అంగన్‌వాడి కేంద్రంలో తనిఖీలు

విద్యార్థులతో మాట్లాడుతున్న రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మెన్ విజయ్‌ప్రతాప్‌రెడ్డి.

అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారుల హాజరుపట్టికను పరిశీలిస్తున్న దృశ్యం.

పామిడి, ఆగస్టు 08 ప్రభాతవార్త

పాఠశాలలు అంగన్‌వాడి కే ంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మెన్ విజయ్‌ప్రతాప్‌రెడ్డి పేర్కొ న్నారు. పట్టణంలోని టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నె హ్రూనగర్ అంగన్‌వాడి కేంద్రంలో మంగళవారం రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మెన్ విజయ్‌ప్రతాప్‌రెడ్డి తనిఖీలు చేపట్టారు. జగనన్న గోరు ముద్ద పథకం లో బాగంగా విద్యా ర్థుల కు చిన్నారులకు నాణ్యమైన బోజనాన్ని అం దిస్తున్నారా.. మెనూ పాటిస్తు న్నారా.. చిన్నారులు, గర్భనీలు, బాలి ంతలకు బలవర్ధకమైన పౌష్టికా హారా న్ని అందిస్తున్నారా.. పాఠశాలలో ఎంతమంది విద్యార్థినీ విద్యార్థులు విద్యనభ్యశిస్తున్నారు.. అంగన్ వాడి కేంద్రంలో చిన్నారులు ఎందరు.. గర్భ నీలు, బాలిం తలు ఎంత మంది.. అంటూ ఆరా తీశారు. పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలను అభి వృద్ధికి పాటుపడుతున్న ప్రభు త్వం వాటి ద్వార విద్యార్థులు, చిన్నారులు గర్భనీలు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అం దిం చేదుకు అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. విద్యతోనే దేశాభివృద్ధి సాద్యం అవుతుందని తెలియ జేస్తూ విద్యార్థులంతా ప్రభుత్వం కల్పి స్తున్న అవకాశాలను సద్విని యోగం చేసుకుంటూ ఉపాద్యాయులు బోది స్తున్న విద్యను క్రమశిక్షణతో ఆలకిస్తూ ఉన్నతంగా ఎదిగి అటు ప్రభుత్వ లక్ష్యా న్ని చేరుకుంటూనే ఇటు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి గుర్తింపును తీసుకు రావాలని కోరారు. విద్యార్థులు, చిన్నారులు, గర్భనీలు, బాలింతలకు నాణ్యఎైన, బలవర్ధక మైన పౌష్టికాహారాన్ని అందించటంలో నిర్లక్ష్యాన్ని ప్రద ర్శిస్తే సహించభోమని మద్యాహ్న బోజన పథకం ఏజెన్సీ, ప్రధానో పాద్యాయులు, అంగన్‌వాడి కార్యకర్తలను రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మెన్ విజయ్‌ప్రతాప్‌రెడ్డి హెచ్చరిచారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ జయానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి పరిటాల సునీత

- హైదరాబాద్‌లోని అల్వాల్‌లో ఉన్న గద్దర్ ఇంటికి వెళ్లిన సునీత

- గద్దర్‌ను ఖననం చేసిన చోట నివాలులు అర్పించిన సునీత

నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

గద్దర్ కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న పరిటాల సునీత

అనంతపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త బ్యూరో

.ప్రజా గాయకుడు గద్దర్ కుటుంబాన్ని మాజీ మంత్రి పరిటాల సునీత పరామర్శించారు. హైదరా బాద్‌లోని అల్వాల్‌లో ఉన్న గద్దర్ ఇంటికి మం గళవారం పిరటాల సునీత, వడ్లమూడి కృష్ణారావు సతీమణి శైలజ వెళ్లారు.

అక్కడ గద్దర్ భార్య, కుమారుడు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. వాస్తవంగా ఆదివారం గద్దర్ మరణం తెలిసిన వెంటనే సునీత హైదరాబాద్ బయల్దేరారు. ఇంతులో పరిటాల కుటుంబంలో ఒకరు చనిపోవడంతో ఆమె అక్క డికి వెళ్లాల్సి వచ్చింది. అయినప్పటికీ ఎల్బీ స్టేడియంలో గద్దర్ భౌతిక కాయానికి పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్దార్థ నివాళులు అర్పించా రు. కుటుంబ సభ్యులను ఓ దార్చారు. అంత్యక్రియలు ముగసిన తర్వాత పరిటాల సునీత హైదరాబాద్ వెళ్లి గద్దర్ కుటుంబ సభ్యులను కలిశారు. దు:ఖంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఓదార్చి.. ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. గద్దర్ మరణం మీ కుటుంబానికి ఎంత లోటో మా కుటుంబానికి కూడా అంతే లోటు అని సునీత అన్నారు. ఆ తర్వాత గద్దర్‌ను ఖననంచేసిన మహాబోది విద్యాలయ ప్రాంగణానికి వెళ్లి.. అక్కడ ఆయన సమాధి వద్ద నివాళులు అర్పించారు.

ప్రాజెక్ట్‌ల సందర్శన ముసుగులో రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తున్న చంద్రబాబు

- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి

విడపనకల్లు, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండల కేంద్రంతో పాటు అంబేద్కర్‌కాలనీలో ఉరవకొండ మాజీ ఎమ్మె ల్యే, వైసిపి సమన్వయకర్త వై.విశ్వేశ్వర్‌రెడ్డి మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాధరణ, ప్రజాభిమానం ఇవన్నీ కూడా జగన్ వైపు వున్నాయి కాబట్టి ఏ విధంగా అయినా సరే కొన్ని సమస్యలను సృష్టించి చంద్రబాబునాయుడు సానుభూతి పొందాలని ప్రజల మనసులు డైవర్ట్ చేయాలని కుయుక్తులు చేస్తున్నారన్నారు. జగన్ ముఖ్య మంత్రి అయినప్పటి నుండి ప్రకృతి సహకరించడం వల్ల సమృద్ధిగా వర్షాలు రావడం అదేవిధంగా చెరువులు, కుంటలు నీటితో పుష్కలంగా వుండడం, భూగర్భజలాలు పెరిగి బోర్లు కూడా ఎక్కడ ఎండిపోవడం వంటివి జరగలే దన్నారు. జిల్లా రైతులు ఎవరు కూడా అధైర్యపడవద్దని రెండు మూడు రోజుల్లో జిబిసి కాలువలు అన్నింటికి కూడా నీరు రావడం జరుగుతుందన్నారు. అదేవిధంగా హంద్రీ నీవా కాలువల ద్వారా పుష్కలంగా అదనంగా నీటిని కూడా తీసుకొస్తామని మరోసారి కూడా జిల్లా రైతులకు ధైర్యాన్ని భరోసాను ఇచ్చే విధంగా వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కరణం పుష్పా వతి, జెడ్‌పిటిసి హనుమంతు, మండల కన్వీనర్ బసన్న, జెసి ఎస్ మండల కన్వీనర్ భర త్‌రెడ్డి, ఉరవకొండ మార్కెట్ యార్డు చైర్మన్ సుశీలమ్మ, ఉరవ కొండ వైస్ ఎంపిపి వెలు గొండ నరసింహులు, విడపన కల్లు వైసిపి సీని యర్ నాయ కులు కరణం భీమిరెడ్డి, జిల్లా ఎస్‌సి సెల్ నాయకులు సుం కన్న, విద్యా కమిటీ చైర్మన్ గిరిబాబు, దేశాయి సిద్ధార్థ, చంద్రనాథ్, మార్కె ట్‌యార్డు డైరెక్టర్ రమేష్, కో ఆప్షన్ మెంబర్ లతీఫ్, డిష్ వెంకటేష్, వేల్పు మదుగు శ్రీరాములు, సొసైటీ చైర్మన్ శ్రీరాములు, మోదు పల్లి రామాం జనే యులు, మాల్యం ఎర్రన్న, గొల్ల ఎర్రిస్వామి, హంపయ్య, ప్రసాద్, ఉమా శంకర్, ఉపసర్పంచు ఓబులమ్మ, రామాంజనేయులురెడ్డి, సచివాలయం కన్వీ నర్ నాగరాజ్, అధికారులు, వాలంటీర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలనలో జాప్యం నివారించండి

- గోనుగుంట్ల సూర్యనారాయణ ఫిర్యాదు

ఆర్‌డిఓకు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

ధర్మవరం టౌన్; ఆగస్టు 8 ప్రభాతవార్త

ఓటర్ల జాబితా పరిశీలనలో తీవ్ర జాప్యం జరుగుతోందని దీన్ని నివారిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి నాయకులు ఆర్‌డిఓ తిప్పే నాయక్‌కు ఫిర్యాదు చేశారు. మాజీ ఎంఎల్‌ఎ గోనుగుంట్ల సూర్య నారాయణ రాసిన ఫిర్యాదును వారు ఆర్‌డిఓకు అందజేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా పరిశీలనకు జూలై 21 నుండి ఒక నెలలోపు సమయం నిర్ధారించినట్లు తెలిపారు. ఆ సమయం ఆసన్నమైందని దీన్ని దృష్టిలో ఉం చుకుని పరిశీలన త్వరగా జరిగేలా చూడాలని వారు ఆర్‌డిఓకు వినతి పత్రం అందజేశారు. వివిధ కారణాలతో బిఎల్‌ఓలు ఓటర్ల జాబితా పరిశీల నను నిర్లక్ష్యం చేస్తున్నారని వారు అందులో వివరించారు. రోజులో కేవలం ఒక గంటపాటు పనిచేయించి మిగితా 8 గంటలపాటు ఇతర పనులు చేయి స్తు న్నారని వారు వాపోయారు. ఆ గంట సమయంలో కూడా సర్వర్ బిజీ ఉందన్న సాకుతో పరిశీలన ముందుకు సాగలేదని వారు ఫిర్యాదులో పేర్కొ న్నారు. కొన్ని పోలింగ్ బూత్‌లకు బిఎల్‌ఎలను ఇంతవరకూ నియమిం చలేదని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. బిఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్ళి ఓటర్ల పరిశీలన చేయకుండా ఒక చోట కూర్చొని పనిముగి స్తున్నారని వారు వాపోయారు. బిఎల్‌ఓల పనితీ రును బట్టి చూస్తే 6 నెలలైనా పరిశీలన పూర్తి అయ్యే అవకా శం లేద న్నారు. బిఎల్‌ఓలు అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తు న్నట్లు అనుమానంగా ఉందని వారు ఫిర్యాదులో తెలిపారు. ఇప్పటి కైనా చురుకైన బిఎల ఓలను ఎంపిక చేసి వారిద్వారా ఓటర్ల జాబితా పరిశీలన సక్రమంగా, పారదర్శ కంగా సాగేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పట్టణ బిజెపి కన్వీనర్ డిష్ రాజు, నారాయణస్వామి, రాప్తాటి రాము, దుస్సా క్రిష్ణ, నిరంజన్ యాదవ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎస్ఎస్ ట్యాంకుకు రావాటర్ విడుదలకు గంగపూజ చేయనున్న విప్ కాపు

ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం,ఆగస్టు 8,ప్రభాతవార్త: రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి రాయదుర్గం పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు కణే కల్ సాయిబాబా దేవాలయం వద్ద ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు హెజ్ఎల్‌సి కాలవ నుండి రావాటర్ విడుదల నేడు (బుధవారం) భూమి పూ జ కార్యక్రమం చేపట్టను న్నారు.అంతకు ముందు టి.వీరాపురం పంప్ స్టేషన్ నందు కొత్త మోటర్లను ప్రారంభిస్తారని ప్రకటనలో రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు.తదనంతరం ట్యాంక్ నందు రావాటర్‌ను విడుదలచేయు సందర్భంగా గం గ పూజ కార్యక్రమంలో రా య దుర్గం మున్సిపల్ చైర్ పర్సన్ పోరాళ్ల శిల్ప,వైస్ చైర్మ న్లు,ఆ వార్డు కౌన్సిలర్లు,కో ఆప్షన్ మెంబర్లు,ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

సతీసమేతంగా శ్రీవారి దర్శించుకున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

-సెప్టెంబర్ 1న కుమారుడి వివాహం సందర్భంగా ఆహ్వాన పత్రికలకు పూజలు

శ్రీవారి దర్శనం అనంతరం సతీమణి హేమలతతో ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త

ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ తిరుమలలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో ఎమ్మెల్యే తన సతీమణి హేమలతతో కలిసి శ్రీవారి దర్శించుకున్నారు. తన పెద్ద కుమారుడు విక్రమసింహా వివాహం సెప్టె ంబర్ 1న జైపూర్‌లో జరుగనుండగా, రిసెప్షన్ 6న తన స్వగ్రామం కౌకుంట్లలో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈక్రమంలోనే ఆయన కుమారుడి వివాహ పత్రికలతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొనగా అర్చకులు ఎమ్మెల్యేను పట్టువస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందించారు.

అభ్యంతరాల జాబితాను అన్ని పార్టీలకు ఇచ్చి విచారణ చేయించండి..!

-రాజకీయ పార్టీల సమావేశంలో టీడీపీ, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ డిమాండ్ - కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకే నిర్ణయం తీసుకుంటామన్న ఈఆర్‌ఓ - అభ్యంతరాలపై విచారణ చేయించకపోతే ఎన్నికల సంఘానికి పిర్యాదు చేస్తామన్న వైసీపీ - ఒక వ్యక్తికి రెండు మూడు చోట్ల ఓట్లు ఉంటే తొలగించాల్సిందేనన్న అన్ని పార్టీలు

మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ఎలక్టోరోల్ అధికారి గణప శంకరయ్య

హాజరైన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు

తహశీల్దార్ కార్యాలయ ప్రధాన ద్వారంవద్ద పోలీసుల భద్రత దృశ్యం

ఉరవకొండ,

ఆగస్టు 8 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వే శ్వరరెడ్డి అభ్యంతరం తెలుపు తూ విచారణ జరుపాలని ఇచ్చి న మరణించిన, పెళ్లైన, శాశ్వి త వలసలు, డబుల్, ట్రిపు ల్‌కు సంబంధించిన 7,8 00 ఓటర్ల జాబితాను అన్ని రాజకీ య పార్టీలకు కచ్చితంగా ఇవ్వా లని టీడీపీ, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ పార్టీలు డిమాండ్ చేశాయి. పట్ట ణంలోని మండల రెవిన్యూ కార్యా లయంలో ఓటర్ల జాబితా ఇంటింటికీ సర్వేపై కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియో జకవర్గ ఈఆర్‌ఓ గణప శంకరయ్య అధ్యక్షతన రాజకీయ పార్టీల సమా వేశం జరిగింది. ఈ సమావేశంలో టీడీపీ ప్రతినిధులు ఎన్. విజయ భాస్కర్, నూ తేటి వెంకటేష్, పి.రాజేష్ మాట్లాడు తూ ఒక వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు ఉంటే తొలగించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ప్రస్తుతం ఇంటింటి సర్వే జరుగుతుండగా ప్రత్యేక విచారణ పేరుతో మరొక సర్వే ఎలా చేస్తారని ఎన్నికల సంఘం సర్వేలో అన్ని విషయాలు బయట పడుతున్నపుడు ఈ ప్రత్యేక విచారణలో ఆంతర్య మే మిటని ప్రశ్నించారు. అన్ని బూతుల్లో సర్వే జరుగడంలేదన్నారు. ఎలాం టి అనుభవంలేని వీఆర్ ఎలను బీఎల్‌ఓగా నియమించవద్దని అభ్యంతరాల జాబితాలు ఇవ్వాలన్నారు.

వైసీపీ ప్రతినిధి యం.బసవరాజు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వై.వి శ్వేశ్వరరెడ్డి ఇచ్చిన అభ్యంతరాలపై సమగ్ర విచారణ జరిపి ంచకపోతే ఎన్ని కల సంఘానికి పిర్యాదు చేయాల్సి వస్తుందన్నారు. వజ్రకరూరు మండ లం పీసీ ప్యాపిలిలోని 99 బూత్‌లో, ఉరవకొండలోని 132 బూత్‌లో గోనుగుంట నాగేంద్ర కుటుంబం ఓట్లు ఉన్నాయని ఉదహ రిస్తూ ఇలాంటి ఓట్లనే తొలగించాలని మేము కోరుతు న్నామ న్నారు. దీంతో స్పందించిన బెలు గుప్ప తహశీల్దార్ ఓబులేసు విచారణ జరుగుతోందో లేదో మీ పార్టీకు చెందిన బీఎల్‌ఏలను అడగాలని అప్పుడు తెలుస్తుందన్నారు. ఆధార్, రేషన్ కార్డు ఊళ్లోనే ఉండి బ్రతకడానికి కొందరు బ్రతకడానికి వెళ్లారని వారి ఓట్లు తొలగించవద్దని వైసీపీ ప్రతినిధి యం.నర సింహులు కోరారు. విచారణలో చనిపోయిన వారి డెత్ సర్టిఫికేట్లు ఇవ్వక పోగా, కుటుంబ సభ్యులు డిక్లరే షన్లు కూడా ఇవ్వడంలేదని అలాంటపుడు చనిపోయివారి ఓట్ల తొలగింపు లకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వైసీపీ ప్రతినిధి ఏ.సి. ఎర్రిస్వామి అన్నారు. అభ్యంతరాల జాబితాలు ఇస్తారో లేదో స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు. బీజేపీ ప్రతినిధి యం.హరిప్రసాద్ చౌదరి మాట్లాడుతూ ఓటరు కార్డులో ఆధార్ అనుసంధానం తప్పక చేయాలని అప్పుడే దొంగ ఓట్లు బయట పడుతాయన్నారు. ఒకే వ్యక్తికి రెండు, మూడు చోట్ల ఓటు ఉండటం వాస్త వమని వాటిని తొలగిం చాల న్నారు. జనసేన పార్టీ ప్రతినిధి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉరవకొండ ప్రాంతానికి చెందిన వారి ఓట్లు కర్నాటక రాష్ట్రం బళ్లారి, తోరణగల్లు తదితర ప్రాంతాల్లో కూడా ఉన్నా యని వారు ఇక్కడి నుండి బ్రతకడానికి వెళ్లిన వారని వారికి ఎక్కడో ఒకచోట ఓటు ఉండేలా చూడాలన్నారు. మాజీ ఎమ్మె ల్యే ఇచ్చిన అభ్యంతరాల జాబితాలు అన్ని రాజకీయ పార్టీలకు ఇవ్వా లని కాంగ్రెస్ ప్రతినిధులు సోనియా శీనా, ఇంద్రావతి ఓబులేసు, సుధాకర్, సీపీఎం ప్రతినిధులు ఎన్. మధుసూదన్, ఎ.రంగారెడ్డి, బి.జ్ఞానమూర్తి, జి.విరుపాక్షి, సీపీఐ ప్రతి నిధి తలారి మల్లి కార్జున కోరారు. కాగా ఇంటింటి సర్వే సక్రమంగా జరుగడం లేదని అనేక పోలింగ్ బూత్‌ల పరిధిలో ఇప్ప టివరకే ప్రారంభమే కాదని అన్ని రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో చెప్పడం విశేషం. ఈ సందర్భంగా ఈఆర్‌ఓ గణప శంకరయ్య మాట్లాడుతూ అభ్యం తరాల జాబితాలు రాజకీయ పార్టీలకు ఇవ్వాలా లేదా అన్నది కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన తరువాతే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఓటరు ఆధార్ అనుసం ధానం ఇప్పటి వరకు 78శా తం జరిగిందన్నారు. బీఎల్‌ఓలు బీఎల్‌ఏలతో కలిసి పకడ్బందీగా సర్వే, విచా రణ చేసేలా చర్యలు తీసుకుంట ామన్నారు. ఈ సమావేశంలో ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, కూడేరు, బెలుగుప్ప తహశీల్దార్లు జి.హరిప్రసాద్, బి.ఈరమ్మ, బి.అనీల్ కుమార్, శేషారెడ్డి, ఓబులేసు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ జి.మునీంద్ర, సీనియర్ సహాయకులు యం. బి.సాయికృష్ణవంశీ పాల్గొన్నారు.

కట్టుదిట్టమైన భద్రత నడుమ కొనసాగిన సమావేశం : ఈనెల 1వ తేదీన జరిగిన సమావేశానికి పదల సంఖ్యలో ఒక్కో రాజకీయ పార్టీ నుండి ప్రతిని ధులు తరలిరాగా వాగ్వాదాలు, సవాళ్ళు, ప్రతి సవాళ్లతో ఉద్రిక్తత చోటు చేసుకున్న క్రమంలో మంగళవారం జరిగిన రాజకీయ పార్టీల సమావేశం కట్టుదిట్టమైన భద్రత నడుమ కొనసాగింది. సీఐలు వి.హరినాథ్, బి.శేఖర్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి, ఏఎస్ఐ హనుమంతరెడ్డిల ఆధ్వర్యంలో సిబ్బంది ఒక పార్టీ నుండి మండలానికి ఇద్దరు చొప్పున మాత్రమే ప్రతినిధులను సమా వేశంలోకి అనుమంతించారు. గొడవలు జరుగకుండా సమావేశం లోపల, బయట బందోబస్తు కొనసాగింది.

జగన్మోహన్‌రెడ్డి పథకాలే వైసీపీకి శ్రీరామరక్ష

- గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

మహిళలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రా మిరెడ్డి.

పామిడి, ఆగస్టు 08 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సాధిస్తున్న ప్రగతి, అమలు చేస్తున్న పథకాలే రాబోవు ఎన్నికల్లో వైసీపీకి శ్రీరామరక్షగా నిలుస్తాయని తద్వార మరో 30 ఏళ్ళు ఆయన ముఖ్యమంత్రిగా ఉంటారని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మండల పరిది లోని ఎదురూరు, అక్కజాంపల్లి గ్రామా ల్లో మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపీపీ భోగాతి మురళీమో హన్‌రె డ్డి, గుంతకల్లు మున్సిఫల్ చైర్‌పర్సన్ నైరుతీరెడ్డి, వైసీపీ పామిడి రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ చైర్మ న్ సునీలయాదవ్, మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి అధికా రులు ప్రతి ఇంటికి ప్రభుత్వం అదిస్తున్న పథకాలను వివరిస్తూ ముద్రించిన బ్రోచర్లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా భ్యున్న తిని ఆకాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్మోహ న్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆం ధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూ తనందిస్తు న్నారని తద్వార ప్రజలంతా సుభిక్షంగా ఉన్నా రని తెలి పారు. అంతకు ముందు ఎమ్మె ల్యే వై.వెం కట్రామిరెడ్డికి ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు, వైసీపీ శ్రేణులు ఆయనను సన్మానిం చారు. ఈకార్య క్రమంలో ఎంపిడిఓ ప్రభాకర్ నా యక్, ఆర్ఐ క్రాంతికుమార్, ఏపీసీపీడీసీఎల్ ఏఈ మధుసూదన్, పంచా యతీ కార్యదర్శి షామీర్, నాయకులు జానకిరామిరెడ్డి, జోజోడే కుమార్, నీలూరు హరినా థ్‌రెడ్డి, బెల్లాల రమణారెడ్డి, ఆర్.సి.వెం కట్రా మిరెడ్డి, రామాంజనే యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సచవాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే వైకాపా ధ్యేయం - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

ప్రజల సంక్షేమమే వైకాపా ధ్యేయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొ న్నారు. పట్టణంలోని 5వవార్డులో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే వార్డులో ప్రతి ఇంటికి వెళుతూ ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసు కుంటూ ముం దుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆం ధ్రప్రదేశ్‌లో అన్ని వర్గాల ప్రజలకు నవరత్న సంక్షేమ పథకాలను అందచేస్తూ వారి ఆర్థిక అభి వృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని రకాల తోడ్పాటునం దిస్తున్నారన్నారు. అదే విధం గా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరిం చారు. రానున్న ఎన్నికల్లో మరో మారు వైఎస్ జగన్‌మోహన్‌రె డ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయ కులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

మల్లాపల్లి కాలనీలో వారం రోజుల లోపు అన్ని మౌలిక వసతులు పూర్తి చేయాలి

- కాలనీలో ఆర్డ్ త్వరితగతిన పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

హౌసింగ్ కాలనీలో ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

సచివాలయ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

గోరంట్ల,ఆగస్టు 8,ప్రభాతవార్త: మల్లాపల్లి హౌసింగ్ కాలనీకి వారం రోజులలోపు మౌలిక వసతులు అన్ని పూర్తి చేయాలని సంబంధిత అధికారు లను జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అదేశిం చారు.గోరంట్ల మండలంలోని మల్లాపల్లి మిట్ట హౌసింగ్ కాల నీని మంగళవారం జిల్లా కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్లు అనేది ప్రతి పేదవాడి కల అని,ఇళ్ల నిర్మాణంలో ఎంలాంటి లోపం ఉండ కూడదని హౌసింగ్ సిబ్బందిని ఆదేశించారు.పూర్తయిన ఇళ్లకు 15 రోజుల్లోగా విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని ట్రాన్స్‌కో అధికా రులను ఆదేశించారు.లే అవుట్లలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి తర్వత వాటి నిర్వహన విషయంలో గ్రామ వార్డు సచివాలయాలు కీలక పాత్ర పోషిం చాలి.జిల్లా కలెక్టర్ గ్రామ సచివాల యాన్ని,హెల్త్‌క్లీనిక్,ఆర్బికే కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ కార్యక్ర మంలో మండల స్పెషల్ ఆఫీషర్ విజయ్ కుమార్,ఎస్‌సిపి ఆర్ గోపాల్‌రెడ్డి. తహ శీల్దార్ రంగనాయకులు ,ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా,ఎంపీపీ ప్రమీళ మూర్తి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాలూరి శంకర్‌రెడ్డి, జడ్పిటిసి జయరాం నాయక్,వైస్ ఎంపీపీ నాగభూషన్ రెడ్డి,సర్పంచ్ శివానంద,పాటూరి శంకర్‌రెడ్డి,హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిసి హాస్టల్ వార్డెన్‌ను అభినందించిన ఫుడ్ కమీషన్ చైర్మన్

హాస్టల్ విద్యార్థులతో ఫుడ్ కమీషన్ చైర్మన్

గుంతకల్లు టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

గుంతకల్లు బిసి బాలుర హాస్టల్ వార్డెన్ నాగమణిని రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి అభినందించారు. మంగళవారం హాస్టల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందుతోందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరూ మెను ప్రకారం భోజనం అందు తోందని చెప్పడం